కళాజాతను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

తొమ్మిది తెగలతో ప్రదర్శనలు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : మేడారంలోని హంపీ థియేటర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది తెగలతో కళారూప ప్రదర్శనలను మంత్రి సీతక్క, ఐటీడీఏ పీవోఅంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఏపీవో వసంతరావు ప్రారంభించారు. ఇందులో వరంగల్, ఖమ్మం, అదిలాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన బృందాలు తమ తెగల సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శించారు. పర్ధాన్‌గోల్ట్ కోయ, చెంచుకోలం, మన్యవాల్, తోటికొండారెడ్డి, నాయకపోడు, అంద్ తెగలకు చెందిన 150 మంది కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

మేడారంలో వెలసిన గిరిజన గ్రామం

మేడారంలోని మ్యూజియంలో ఐటీడీఏ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాన్ని నిర్మించారు. గతంలో గిరిజన గ్రామాలు, వారి ఆచార వ్యవహారాలు ఎలా ఉన్నాయో తెలిసేలా నిర్మించి గిరిజనుల సంప్రదాయాల విశిష్టతను తెలియజేస్తున్నారు.

పగిడిద్దరాజు విశ్రాంతి భవనం ప్రారంభం

గోవిందరావుపేట, ఫిబ్రవరి 20 : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రూ.25లక్షలతో పగిడిద్దరాజు పూజారులు బస చేసేందుకు నిర్మించిన భవనాన్ని మంగళవారం మంత్రి సీతక్క ప్రారంభించారు. ఉదయం పగిడిద్దరాజు పూనుగొండ్ల నుంచి కాలినడకన లక్ష్మీపురానికి చేరుకొని రాత్రి పూజారులతో బస చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పూజారులు పెనక ఇద్దయ్య, సమ్మయ్య, కృష్ణయ్య, సమ్మక్క, సారయ్య, విజయలక్ష్మి, సత్యనారాయణ, లక్ష్మయ్య, రవి, నరేశ్, సంతోష్, పెనక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిరు ధాన్యాల వితరణ కేంద్రం..

ఏటూరునాగారం : జాతరలో టచ్ స్టోన్ ఫౌండేషన్ వారి వసుధ ఫుడ్స్ ఆధ్వర్యంలో తయారు చేసిన చిరు ధాన్యాల ఉత్పత్తుల వితరణ, విక్రయ కేంద్రాన్ని మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. సహజ పానీయాలు, ఎలాంటి హానికరమైన మసాలాలు రంగులు లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చినట్లు యాజమాన్యం వివరించింది.

ములుగు జిల్లాకు నాలుగు రోజుల సెలవులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా నేటి నుంచి నాలుగు రోజుల పాటు జిల్లాలో సెలవులు ప్రకటిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 21 నుంచి 24 వరకు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది: 28.02.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖా పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
నల్లబెల్లి	73197642906	పప్పు సుధాకర్, ఇం.నెం. 1-88, నల్లబెల్లి, వరంగల్
నల్లబెల్లి	73198035911	బొడ్డుల సమ్మయ్య, ఇం.నెం. 5-65, నల్లబెల్లి, వరంగల్
రేగొండ	73198480419	గుండెబోయిన శంకర్, ఇం.నెం. 2-167, లింగాల, రేగొండ, భూపాలపల్లి
రేగొండ	73199242043	గుమ్మడి రాజమ్మ, ఇం.నెం. 1-42, రేగొండ, భూపాలపల్లి
హంటర్ రోడ్, కొత్త క్యాంపెట్	73196301885	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హంటర్ రోడ్, కొత్త క్యాంపెట్	73198079528	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హంటర్ రోడ్, కొత్త క్యాంపెట్	73205049066	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హనమకొండ	73198100697	సదువల అనిత, ఇం.నెం. 3-189/1, సంగెం, వరంగల్
హనమకొండ	73206263147	సదువల అనిత, ఇం.నెం. 3-189/1, సంగెం, వరంగల్
నెక్కొండ	73198194734	పాడిల్లా మౌనిక, ఇం.నెం. 2-164, సాయి రెడ్డి పల్లి, వరంగల్
నెక్కొండ	73197839935	బడావత్ రజిత, 4-45 రెగులతాండ, రెడ్లవాడ, వరంగల్
గార్ల	73195039431	తిప్పరపు రుతు, ఇం.నెం. 1-15, కొత్త పోచారం, గార్ల

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/-లు తేది: 28.02.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 20.02.2024 సం/- రీజినల్ మేనేజర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

దస్తావేజులు పోయినవి

★శ్రీ పొన్నం మహేష్, తండ్రి: పొన్నం కుమారస్వామి, నివాసం: వర్ధన్నపేట, మండలం వర్ధన్నపేట, జిల్లా: వరంగల్ గారికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు 01-02-2024 రోజున ఇల్లు మార్పిడి చేస్తున్న తరుణంలో బీరువా, ఇంటి సామానులు తరలిస్తున్న క్రమంలో పోయినవి. దస్తావేజు నెం. 15361/2021. కావున ఎవరికైనా దొరికితే తమకు అప్పగించగలరని మనవి చేస్తున్నాం. సెల్: 9059403582 కు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాం.
NTW-00

CHANGE OF NAME

★I, JUVERIA GOUHAR, W/o. MOHAMMED ZAKIUDDIN, R/o. H.No. 7-8-103/1, Machili Bazar, Hanamkonda, Warangal, Hanumakonda-506001, T.S., India. I have changed my name to JUVERIA GOUHER and solemnly declare.
NTW-00

PLOT FOR SALE



★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గద్దెకు చేరిన జంపన్న

నీళ్లారబోసిన కన్నెపల్లి మహిళలు

జంపన్నను గద్దెకు తీసుకొస్తున్న పూజారులు

తాడ్వాయి, ఫిబ్రవరి 20 : కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డును ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. అంతకుముందు పూజారి పల్లెబోయిన సత్యం నాలుగు రోజులుగా ప్రత్యేక పూజలు చేస్తూ ఉపవాస దీక్ష చేసి అత్యంత నియమనిష్టలు పాటించారు. కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధి చేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయనకు ప్రతిరూపాలైన డాలు, కర్రకు దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం డోలివాయిద్యాల నడుమ సత్యంకు దేవుడు ఆవహించే వరకు దూపదీప నైవేద్యాలు సమర్పించి రాత్రి 7.09 గంటలకు డాలు, కర్రతో బయలుదేరాడు. ఆయన వెంట వడ్డె సాంబశివరావు హనుమంతుడు డాలుతో జంపన్నకు రక్షణగా ముందు నడవగా గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ సాగనంపారు. నేడు సారలమ్మ గద్దెలపైకి చేరే క్రమంలో తమ్ముడు జంపన్నను జంపన్నవాగులో పలుకరిస్తూ గద్దెకు చేరనుంది. మూడు రోజుల పాటు జంపన్న పూజలందుకున్న తర్వాత తిరిగి శనివారం తిరుగువారం పండగ నిర్వహించి జంపన్నను కన్నెపల్లిలోని గుడిలోకి చేర్చుతారు.

భక్తులు క్షేమంగా వెళ్లాలి

సమ్మక్క ప్రధాన పూజారి స్వామి

తాడ్వాయి, ఫిబ్రవరి 20 : మహాజాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులు సమ్మక్క-సారలమ్మను ప్రశాంతంగా దర్శించుకుని స్వగ్రామాలకు చేరుకోవాలని సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన స్వామి ఆకాంక్షించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. భక్తులు ప్లాస్టిక్ వాడొద్దని, బట్ట సంచులనే వినియోగించాలని కోరారు.

గట్టమ్మకు పోటెత్తిన భక్తులు

ములుగురూరల్, ఫిబ్రవరి 20 : మొదటి మొక్కుల తల్లి గట్టమ్మ దేవాలయానికి భక్తులు పోటెత్తారు. నేటి నుంచి మేడారం జాతర ప్రారంభం కానుండడంతో సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం అర్ధరాత్రి వరకు భక్తుల తాకిడి పెరిగింది. అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించారు. అనంతరం భక్తులు మేడారానికి బయలుదేరి వెళ్లారు.

నేడు గద్దెపైకి గోవిందరాజులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : మండలంలోని కొండాయిలో కొలువైన గోవిందరాజులు నేడు మేడారం చేరుకోనున్నారు. మేడారంలోని సమ్మక్క-సారలమ్మల ప్రాంగణంలో ఉన్న గద్దెల వద్ద ప్రతిష్ఠించనున్నారు. ఈ మేరకు నేడు ఉదయం ఆలయాన్ని శుభ్రం చేసి పూజా సామగ్రి, ఆడేరాలను శుద్ధి చేయనున్నారు. సాయంత్రం పూజారి దబ్బగట్ల గోవర్ధన్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఆయనతో పాటు గ్రామస్తులు, పూజారులు నాగేశ్వర్‌రావు, దబ్బగట్ల జనార్దన్, వడ్డె పొదెం బాబు పాల్గొననున్నారు. సాయంత్రం వడ్డె బాబు గోవిందరాజులను మేడారంలోని గద్దెలపైకి చేర్చి ప్రతిష్ఠించనున్నారు.

జాతర పనుల పరిశీలన

చిట్యాల, ఫిబ్రవరి 20 : మండలంలోని వెంచరామి శివారులో నిర్వహిస్తున్న పూరేడు గుట్ట మినీ మేడారం జాతరను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక వసతులైన రోడ్డు, శానిటేషన్ తదితర పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రామయ్య, ఎంపీవో రామకృష్ణ, డీటీ శివతేజ, పీఆర్ ఏఈ తిరుపతి తదితరులున్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

చిట్యాల : తాత్కాలిక బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం/చిట్యాల, ఫిబ్రవరి 20 : ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం గణపురం, చిట్యాల మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్లలో మేడారం ప్రత్యేక బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు అమ్మవార్ల గద్దెల సమీపానికి చేరుకుంటాయని, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లేవారు 4 నుంచి 5 కిలోమీటర్లు నడిచి తల్లులను దర్శించుకోవాల్సి వస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందని, భక్తులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమాల్లో గణపురం వైస్ ఎంపీపీ అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, డిప్యూటీ ఆర్ఎం శ్రీనివాస్, పరకాల డీఎం రవిచందర్, ఎస్టీఐ కృష్ణకుమారి, డీఆర్ఎం శ్రీనివాస్, చిట్యాల ఎంపీపీ దావు వినోదావీరారెడ్డి, ఎంపీడీవో రామయ్య, ఎంపీటీసీలు కటుకూరి పద్మ, దబ్బెట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

రేగొండ : అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. మంగళవారం ఆయన రేగొండ, గోరికొత్తపల్లి మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రేగొండలో మహిళలకు కుట్టుమిషన్లు, గూడెపల్లెలో 40 మంది రైతులకు పట్టాలు కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీపీ పున్నం లక్ష్మి, ఎంపీటీసీలు మైస సుమలత, గంట గోపాల్, శనిగరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు. కాగా, రేగొండ సహకార సంఘం గోదాం నిర్మాణానికి స్థలం కేటాయించాలని పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ఆగకుండా వెళ్లడంతో రోడ్డుపై బాధితుల ఆందోళన
- రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్

వాహనాలను ఆపి ఆందోళన చేస్తున్న ప్రమాదానికి గురైన వారి బంధువులు

ములుగు రూరల్, ఫిబ్రవరి 20 : మేడారం వస్తున్న ట్రాక్టర్‌ను, ఆర్టీసీ బస్సు ఢీకొట్టి ఆగకుండా వెళ్లడంతో బాధితులు ఆందోళనకు దిగారు. దీంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటన ములుగు మండలం మహ్మద్‌గౌస్‌పల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. జనగామ జిల్లాకు చెందిన సుమారు 20మంది భక్తులు మేడారం సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు బయల్దేరారు. మహ్మద్‌గౌస్‌పల్లి వద్దకు రాగానే ట్రాక్టర్‌ను బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న భక్తులు కింద పడి ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సును డ్రైవర్ ఆపకుండా వెళ్లడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించారు. మరో బస్సు అద్దాలను పగులగొట్టడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో సుమారు 2గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. ములుగు సీఐ రంజిత్‌కుమార్ అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ప్రైవేటు వాహనాల రూట్‌లో ట్రాఫిక్ జామ్

గోవిందరావుపేట : పస్రా నుంచి మేడారం వచ్చే ప్రైవేట్ రూట్ వెంగళాపురం, నార్లాపురం మీదుగా కన్నెపల్లి మూలమలుపు స్తూపం వరకు మంగళవారం రాత్రి ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు క్లియర్ చేసి జాతరకు వచ్చే ప్రైవేట్ వాహనాలను పస్రా మీదుగా నార్లాపూర్ వైపు మళ్లిస్తున్నారు.



బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న జడ్పీచైర్‌పర్సన్ నాగజ్యోతి

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

ములుగురూరల్, ఫిబ్రవరి 20 : కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం ములుగులో ఆమె మంగపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొక్కెర నర్సింహారావు మృతి చెందగా ఆయన భార్య సీతమ్మకు రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ నర్సింహారావు బీఆర్ఎస్ సభ్యత్వం పొందాడని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎట్టి జగదీశ్, పాండ శ్రీనివాస్, వేములపల్లి భిక్షపతి, చంద్రమౌళి, రమేశ్, రాములు, సురేశ్, సంతోష్, అంకూస్ పాల్గొన్నారు.

మేడారం జాతరకు రండి

మేడారంలో నేటి నుంచి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు రావాలని కోరుతూ ఈవో రాజేంద్రం మంగళవారం ములుగులో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి-జగదీశ్వర్ దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

మణుగూరు వెళ్లే వాహనాలకు పస్రాలో బ్రేక్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : హనుమకొండ, ఇతర ప్రాంతాల నుంచి ఏటూరునాగారం మీదుగా మణుగూరు వెళ్లాల్సిన ప్రైవేటు వాహనాలను పోలీసులు పస్రాలో అడ్డుకుంటున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు వాహనాలను దారి మళ్లించడంతో దూర ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు నచ్చ చెప్పేందుకు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

గని ప్రమాదంలో కార్మికుడికి తీవ్రగాయాలు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20 : భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1 ఇంక్లైన్ గనిలో మంగళవారం ప్రమాదం సంభవించి బదిలీ వర్కర్ హరికృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. సింగరేణి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సెకండ్ షిఫ్ట్‌లో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఆలార్ తాడు హరికృష్ణకు తాకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అధికారులు భూపాలపల్లి సింగరేణి దవాఖానకు, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు హరికృష్ణను తరలించారు.

రామప్పలో ఏర్పాట్లు పూర్తి

వెంకటాపూర్, ఫిబ్రవరి 20 : మేడారం భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్ప దేవాలయాన్ని సందర్శించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు, ఆలయం, గార్డెన్‌లో లైటింగ్, భక్తుల సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అడిషినల్ కలెక్టర్ వేణుగోపాల్ ఆలయానికి రాగా అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయంలో క్యూలైన్లు, పార్కింగ్ తదితర ప్రదేశాలను ఈవో శ్రీనివాస్, అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపీడీవో రాజు ఉన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో అధికారులు రామప్ప చెరువు సందర్శనను నిలిపివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

160 మందితో బందోబస్తు

రామప్ప దేవాలయం, పాలంపేట గ్రామంలో 160 మంది పోలీసులు విధులు నిర్వర్తిస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ముగ్గురు సీఐలు, నలుగురు ఎస్సైల ఆధ్వర్యంలో ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఈ నెల 25 వరకు మూడు షిఫ్టుల్లో పనిచేస్తారన్నారు. భక్తులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

పాస్‌ల జారీపై ఆదివాసీల ఆగ్రహం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : మేడారం తల్లుల దర్శనం, వెహికిల్ పాస్‌లు అరకొరగా ఇవ్వడంపై ఆదివాసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతర కోసం ఐదు వేలకు పైగా పాస్‌లు ముద్రించినప్పటికీ అధికారులు తమకు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారని ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబు మండిపడ్డారు. తమకు 950 పాస్‌లు ఇవ్వాలని కోరుతూ ఐటీడీఏ పీవోకు లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. కానీ అధికారులు 200 మాత్రమే ఇవ్వడం వల్ల ఒక్కో సంఘానికి మూడు, నాలుగు పాస్‌లే వచ్చాయని ఆవేదన వ్యక్తంచేశారు. కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించినా పట్టించుకోవడం లేదని, ఐటీడీఏపై అధికారులు పెత్తనం చెలాయిస్తూ జాతర నుంచి దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమకు కనీసం 500 పాస్‌లు ఇవ్వాలని కోరారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మిజోరాం, మహారాష్ట్ర నుంచి అనేక మంది ఆదివాసీ ప్రతినిధులు వస్తారని వారిని గౌరవించి దర్శనం చేయించాల్సిన బాధ్యత సంఘాలపై ఉందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి వీవీఐపీ, వీఐపీ పాస్‌లు అందజేయాలని ఆయన కోరారు. సంఘాల నాయకుడు ముద్దబోయిన రవి పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి

జాతరలో పోలీస్ బందోబస్తుపై సమీక్ష

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : మేడారం జాతరలో పోలీసు బందోబస్తుపై మంగళవారం పోలీసు కంట్రోల్ రూంలో మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గత జాతరలో చేపట్టిన చర్యలు, ఎదురైన ఇబ్బందులు, ప్రస్తుతం వ్యవహరించాల్సిన తీరుపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్య, భక్తులు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు. సమావేశంలో ములుగు ఎస్పీ పీ శబరీష్, ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భక్తుల సేవలో లోకల్ బస్సులు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 20 : భక్తులకు సేవలు అందించేందుకు అధికారులు లోకల్ బస్సులు సిద్ధం చేశారు. సమ్మక్క-సారలమ్మ దర్శనానికి పస్రా మీదుగా వచ్చే ప్రైవేట్ వాహనాలను చింతల్ క్రాస్ నుంచి మేడారానికి పోలీసులు అనుమతించడం లేదు. వాహనాలను చింతల్ క్రాస్ వద్దే పార్కింగ్ చేయనున్నారు. ఈక్రమంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆర్టీసీ అధికారులు చింతల్ క్రాస్ నుంచి కొంగళమడుగు వరకు భక్తులను ఉచితంగా చేరవేయనున్నారు.

కోడిని మొక్కేలోపే సెల్ మాయం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : తల్లుల మొక్కు తీర్చుకునేందుకు ఓ భక్తుడు కోడిని కొని మొక్కేలోపే సెల్ మాయమైంది. ఈ ఘటన మంగళవారం మేడారంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. వరంగల్ కరీమాబాద్‌కు చెందిన తవుటం ప్రసాద్ దంపతులు కోడిని కొని దానిని కోయించేందుకు రాగా సదరు దుకాణా యజమాని కోడిని మొక్కి ఇవ్వాలని చెప్పాడు. దీంతో ప్రసాద్ తన చేతిలో ఉన్న సెల్ ఫోన్‌ను అక్కడే ఉన్న బల్లపై పెట్టి కళ్లుమూసుకొని తల్లులకు మొక్కి తెరిచేలోపే ఫోన్ కనిపించలేదు. వెంటనే బాధితుడు వెతికినా దొరకకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లాడు. దాని విలువ రూ.15వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహించాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20 : పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముద్దమల్ల రాజేందర్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో పదో తరగతి పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, సెంటర్ కస్టోడియన్, మండల విద్యాధికారులు, రూట్ ఆఫీసర్లకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. ముఖ్యతిథిగా హాజరైన రాజేందర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పరీక్షల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణమోహన్, రఘుపతి, కిషన్‌రావు, రాజగోపాల్, భద్రయ్య, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దారులన్నీ మేడారం వైపే

కాటారం, ఫిబ్రవరి 20 : కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విలసిల్లుతున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ కొలువైన మేడారం వైపే దారులన్నీ సాగుతున్నాయి. మహాజాతరకు కొన్ని గంటలే మిగిలి ఉండడంతో అమ్మవార్ల దర్శనం కోసం వేలాది వాహనాల్లో లక్షలాది మంది భక్తులు తరలివెళ్తున్నారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, నిర్మల్ తదితర జిల్లాలు, మహారాష్ట్ర, గోదావరి పరీవాహక ప్రాంతాల నుంచి మేడారం జాతరకు వెళ్లే భక్తులకు కాటారం కీలకంగా మారింది. కాటారం నుంచి యామన్‌పల్లి మీదుగా మేడారం కేవలం 60 కి.మీ మాత్రమే ఉండడం, డబుల్ రోడ్డు పూర్తి కావడంతో భక్తులు ఇటువైపు నుంచి వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు.

మేడారం ఎంట్రీ గేట్ వద్ద పోలీసుల అత్యుత్సాహం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : మేడారం గ్రామ ఎంట్రీ గేట్ వద్ద పోలీసులు అత్యుత్సాహం చూపుతున్నారు. గ్రామస్తుల ద్విచక్ర వాహనాలు లోపలికి రాకుండా అడ్డుకోవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. ఈలోగా అక్కడి ఐటీడీఏ అధికారి వాహనం చేరుకోగా పాస్ ఉన్నప్పటికీ లోనికి అనుమతించలేదు. ఐటీడీఏ క్యాంపు ఆఫీస్ వద్దకు వెళ్లాలని చెప్పినప్పటికీ పోలీసులు ఖాతరు చేయలేదు. ఈలోగా వివిధ సెక్టార్‌లో పనిచేస్తున్న అధికారుల ద్విచక్ర వాహనం రాగా దానిని కూడా అడ్డుకున్నారు. గ్రామస్తులు, పోలీసుల మధ్య కొద్ది సేపు ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఆధార్ కార్డు ఉంటే లోనికి అనుమతి ఇస్తామని పోలీసులు తెగేసి చెప్పడంతో గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది సేపటి తర్వాత పోలీసులు అనుమతించారు. జాతర ప్రారంభంలోనే పోలీసులు అత్యుత్సాహం చూపడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాస్ ఉన్నప్పటికీ అనుమతించకపోవడంపై అధికారులు సైతం మండి పడుతున్నారు.

ఫిట్స్‌తో రోడ్డుపై కుప్పకూలిన భక్తుడు

భిక్షపతిని దవాఖానకు తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : జంపన్నవాగులో స్నానం చేసేందుకు కుటుంబ సమేతంగా వెళ్తున్న నిజామాబాద్ భక్తుడు ముసిని భిక్షపతి మంగళవారం ఫిట్స్‌తో ఒక్కసారిగా ఐటీడీఏ క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డుపై కుప్పకూలాడు. దీంతో భార్య, పిల్లలు భిక్షపతి కాళ్లు చేతులు రుద్దినప్పటికీ స్పృహలోకి రాకపోవడంతో స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు సత్వరమే చికిత్స అందించడంతో స్పృహలోకి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు.

కాంగ్రెస్‌తో ఆదివాసీలకు తీరని అన్యాయం

వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 20 : ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని, ఎస్టీ జాబితా నుంచి బంజారాలను తొలగించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్‌పీ) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో జరిగిన కార్యకర్తల సమావేశంలో జీఎస్‌పీ ప్రధానకార్యదర్శి వెంకటకృష్ణ మాట్లాడారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ కోసం బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి సరైన గుణపాఠం చెప్తామన్నారు. ఏజెన్సీలో బంజారాలకు కుల ధృవీకరణ పత్రాలను నిలిపివేయడంతో పాటు వెంటనే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నాయకులు మట్టిరమేశ్, ఆనంద్, సమ్మయ్య, శంకర్ పాల్గొన్నారు.

పీవో అంకిత్ బదిలీని నిలిపివేయాలి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 : ఐటీడీఏ పీవో అంకిత్ బదిలీని వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు శమంతకమణి, బడే సులోచన కోరారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం వద్ద సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏడాది పాటు అంకిత్ ఇక్కడే పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బదిలీ ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు. సమావేశంలో సంఘం నాయకులు సాంబలక్ష్మి, లలిత, సడాలి, రత్న, తల్లాడి విజయ, రజిత, ధనలక్ష్మి, శాంత పాల్గొన్నారు.

జాతర పాస్‌ల కోసం పడిగాపులు

ములుగు రూరల్, ఫిబ్రవరి 20 : మేడారం దర్శనం, వెహికిల్ పాస్‌ల కోసం ములుగు కలెక్టరేట్ ఎదుట రెండు మూడు రోజుల నుంచి రాజకీయ నాయకులు, ముఖ్య నేతలు, అధికారులు, మీడియా ప్రతినిధులు పడిగాపులు కాస్తున్నారు. తొలిసారి ములుగు కలెక్టరేట్ నుంచి పాస్‌లు జారీ చేస్తుండడంతో ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల వీఐపీలు, వీవీఐపీలు పాసుల కోసం తంటాలు పడుతున్నారు. 2022 మేడారం జాతర సమయంలో 12వేల పాస్‌లు జారీ చేయగా ఈసారి ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచిన కారణంగా వాటిని అధికారులు తగ్గించారు.

ప్రస్తుతం 9వేల పాస్‌లు జారీ చేయాలని నిర్ణయం తీసుకోగా 19న సాయంత్రం వరకే 9వేల పాస్‌లు పూర్తయ్యాయి. చేసేదేమీ లేక ఉన్నతాధికారుల ఆదేశాలతో మరిన్ని పాస్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పాస్‌ల కోసం బారులు తీరారు. రాత్రి వరకు అధికారులు ఇచ్చినన్ని పాస్‌లు తీసుకొని ఇటు ప్రభుత్వంతో పాటు జిల్లా అధికార యంత్రాంగంపై విమర్శలు చేస్తూ వెళ్లడం కనిపించింది.